కథానిక:

# దైనం



ఉప్పునూతుల నరసింహారెడ్డి

ఏసుదాను గడీలో పశుల పాకలో పెండ తీస్తు న్నాడు.

వాస్తవానికి అది పాక కాదు, 12 దూలాల విశా లమైన కొట్టం. పెంకతో కప్పబడింది. అందులో పాడి బర్లు ఒక వైపు కట్టేస్తే, రెండోవైపు అరు దైన జాతికోడెలు మూర విరుచుకుని చూసేవారికి కన్నుల పండువుగా, తల పొగరుగా కదలుతూ దొరకు గర్వ కారణంగా వున్నాయి.

ఏసుదాను జాముపొద్దు వుండగానే తన పనిలో నిమగ్నమవుతాడు. కొట్టం శుభ్రం చేయటం, పశు వులన్నిటికి ముందు మేత వేయటం, తవుడు కలిపిన కుడితీ నీళ్లు కదువునిండా తాపటం, పాలిచ్చేబర్లను కోడెలను రోజూ కడగటం అతని దినచర్య.

పాలిచ్చేబర్లను కొట్టంలో కట్టేసి కోడెలను తన వెంట కంచెమేతకు తోలుకెళ్తాడు.

గొల్ల మల్లయ్య బర్ల పాలుపిండి గడీలో ఇచ్చి ఆబర్లను కంచెలో ఏసుదాను వద్దకు చేర్చి తన వ్యవసాయ పనిలోకి వెళ్ళిపోతాడు.

మల్లయ్య దొర వ్యవసాయం చేయించే పెద్ద జీతగాడు. మిగతా జీతగాల్ల కంటె మల్లయ్యకు ఓ రెండు కుండల ధాన్యం అదనంగా ముట్టుతుంది.

విశాలమైన దొర వ్యవసాయ భారం అంతా మల్లయ్య తమ పేద బుజాల మీద వేసుకుని ఎంతో విశ్వాసంగా పని చేస్తాడు.

ఆమాట కొస్తే పశువులను చూసుకునే ఏసు దాసు మొదలు పండ్లతోట కావలికాసే పెరుమాళ్లు వరకు అందరూ విశ్వాసంగా వుంటారు. దొర తనం కట్టడి అందుకు ముఖ్యకారణం ఐతే ఆనాటి ప్రజల అమాయకపు ఆత్మార్పణ రెండో కారణం

*

** రోజులు మారాయి. తెలంగాణ పోరాటం ఆరంబమయ్యింది.

దొరలు దేవిడీలు వదిలి 'పరగణాలు'పట్టి పారి పోయారు, కుటుంబాలు వెంట తీసుకుని గడీలన్ని ఒక్కటొక్కటిగా విప్లవకారుల ద్వారా నేలమట్టం అవుతున్నాయి

ఆ రోజు ప్రకృతి భీభత్సంగా వుంది

వర్షం లేదు ఉరుములు మెరువులు ఉదృతంగా వున్నాయి.

సుడిగాలి పేదవాని పాకమీద కప్పిన తాటి మట్టను 'పతంగి'లా ఆకాశంలోకి లేపేస్తుంది.

ఇంత జరుగుతున్నా జనం ముఖాల్లో వింత కాంతి

పోరాట యోధులు వస్తున్నారు

'అన్నా' అని పేదవాడు ఆప్యాయంగా పిలిచే విప్లవ వీరులు వారి నాయకుడు బి.యన్.ఏక్షణం లోనైనా ఆ గ్రామానికి రావచ్చునన్న వార్తే వారి సంతోషానికి కారణం

దొర జీత గాళ్లంతా పనులు మానుకున్నారు.

అన్నలు గ్రామానికి వచ్చి పేదవారికి భూములు పంచిపెడ్తారన్న వార్త గ్రామానికి చేరింది.

దొర పశువుల కొట్టంతో ఏసుదాను అతనొక్కడే మిగిలింది.

గ్రామస్తులందరి దృష్టి రాబోయె అన్నల గురించే

తమ జీవితాలకు కొత్తరూపునిచ్చే దేవతలొస్తున్నారు.

"సోదరా!నీవు మనిషివే మర బొమ్మవు కావు" అని తెలియజేసే జ్ఞానులొస్తున్నారు.

పాకలో పేడ తీస్తున్న ఏసుదాసుకు ఏసుప్రభువు జన్మించిన సువార్త తెలియజేయటానికి వచ్చే జ్ఞానుల కథ మదిలో మెదిలింది.

"ప్రభువా: రక్షించు" అని పేడ చేతులతోనే ప్రభువుకు నమస్కారం పెట్టుకున్నాడు ఏసుదాను.

దొర గడీలో ఎవ్వరూలేరు. ఎదురు లేని రారాజుగా గ్రామాన్ని ఏలిన వీరారెడ్డిదొర భార్యా పిల్లలతో మునగాల పరగణాకు వెళ్లిపోయాడు.

అది ఆంధ్ర ప్రాంతం కావున తెలంగాణ పోరాట యోధుల హస్తం అక్కడివరకు చేరదని దొరలంతా మకాం మార్చారు.

పోలీసు క్యాంపులున్న గ్రామాలలోనె నివాసం ఏర్పాటు చేసుకున్నారు.

ఊరంతా కోలాహలం

పాకమండి పెంకుటింటి వరకు అలికి ముగ్గులేశారు.

పండుగ వాతావరణం ఆ కుగ్రామంలో వెల్లివిరిసింది.

ఏసుదాను గడీని వదిలిపెట్టలేదు.

మూగజీవుల రక్షణ తన ధర్మం అనుకున్నాడు. వాటిని గాలికి వదిలేసి ప్రభువు దృష్టిలో పాపిని కాలేను అనుకున్నాడు.

పాకలోని ఓమూల గడ్డేపరువుగా ముడుచుకున్నాడు ఏసుదాసు

కోలహాలం చప్పుడు పెరగటేమే కాకుండా గడీవైపే రావటంతో మగతగా కునుకు తీస్తున్న ఏసుదాను వెంటనే లేచి కూర్చున్నాడు.

చప్పుడు వివాదాల రూపం దాల్చింది.

ప్రజల హృదయాల స్పందన ప్రకృతికి పులకింతనా? అన్నట్లుగా చిరుజల్లులు మొదలయ్యాయి.

ప్రజాసముద్రమంతా వెల్లువ నింగినంటగా గడీలో ప్రవేశించింది.

అజానుబాహువు, ఆరడుగుల భారీ శరీరంతో 'బి.యస్' ఆ గుంపులో ప్రత్యేకంగా కనిపిస్తున్నాడు.

ఏసుదాను నమస్కరించాడు

"సోదరా!నీ పేరు" అన్నాడు ఆప్యాయంగా బి.యస్.

"ఏసుదాను వినమ్రంగా నమస్కరించాడు.

'బి.యస్.' చిరునవ్వుతో "సోదరా! ఇక్కడ అయ్య లేవ్వరూ వుండరు. అందరం సోదరులమే" అన్నాడు

మరల తానె "గడీ తాళాలువున్నాయా" అన్నాడు

"లేవు దొర తీసుకెళ్ళాడు" అన్నాడు

ఆమాట బయటకు రావటం ఆలస్యం తాళం 'బండ రాయి'తో పగలగొట్ట బడింది.

బి.యస్. "దాసూ: ముందు మాకు దారి చూపించు" అన్నాడు ఏసుదాను నల్లటి ముఖం సహితం సిగ్గుతో ఎర్రబడింది

"నేను అంటరానోడ్ని ఎన్నడూ లోపలికెళ్ళలేదయ్యా" అన్నాడు చిన్నగా. ఏసుదాను జీవితంలో మొదటిసారిగా తన సేవలను దొర అవమానించి నట్లుగా భావించాడు.

"అహో: ఎంతటి విచిత్రం. జీవితాన్ని ఏ గడీ సేవలో కరగదీశాడో ఆవ్యక్తికి అందులోకి ప్రవేశంలేదు. దొరతనమా: నీకు మూకలు చెల్లాయి" అన్నాడు బి.యస్. ఆవేశంగా

జనంలో ఆవేశం పెల్లుబికింది.

బిలబిల మంటూ అందరూ గడీలోకి ప్రవేశించారు.

అందులోని వస్తువులు, ధన ధాన్యాలు క్షణంలో చేతులు మారి గడి దాటి పోయాయి.



శేఖర్ కపూర్ మా నిక్కచ్చి మనిషి. ఏదైనాసరే డొంకతిరుగుడు లేకుండా వుండటం అతడికి ఇష్టం. ఈమధ్య సెన్సార్ మీద విరుచుకు పడుతూ శేఖర్ కపూర్ దుమ్మురేగేలా కేకలు పెట్టాడు. మానవ జీవితానికి 'సెన్సార్‌షిప్' వుందా సినిమాలకు వుండటానికి? జీవితంలోంచే సినిమాలు వుడతాయి ఆకాశంలోంచి కాదు. ఈ సత్యం తెలుసుకున్నప్పుడే జనం బాగుపడతారు అని వాక్రుచ్చాడు.

దళం సభ్యుడొకరు 'బి.యస్.'ను సమీపించి "కామ్రేడ్ ! గడీ కూల్చటానికి సభ్యులు ఉత్సహపడుతున్నారు. అనుమతినిస్తారా? అని ప్రశ్నించాడు సభ్యుని ముఖంలో అంతులేని సంతృప్తి.

'బి.యస్.' జవాబిచ్చేలోపు అతని కాళ్ళను రెండు చేతులు బలంగా చుట్టి వేశాయి.

ఆశ్చర్యంగా అతను కిందికి చూడగా ఏసుదాసు

"సోదరా! ఇదేంటి? అన్నాడు 'బి.యస్'

"అయ్యా! ఆ గడీలో ఎన్నడూ అడుగు పెట్టకున్నా ఆ గడీ మాది, మా వూరిది అని గర్వపడేవాన్ని

ఈ చుట్టు పట్ల నాలుగు పరగణాలలో ఇంత గొప్ప గడీలేదని గర్వంగా చెప్పకునే వాళ్లం

అయ్యా! అనాడు ఈ గడీ దొరది–ఈనాడు మీది. మీరుండండి వూరివాళ్లను వుండనవండి.

వూరిపాకలు గాలిలో కొట్టుకుపోతే వానకు వణికే మాకు నీడగా ఇవ్వండి.

ధనం పంచుకోండి, ధాన్యం పంచుకోండి, వాహనాలు పంచుకోండి, వస్తువులు పంచుకోండి.

బర్లు పంచుకోండి, గొర్లు పంచుకోండి, ఆవులు పంచుకోండి, కోడెలు పంచుకోండి.

గడీని ఊరి ప్రజలకు కానుకగా ఇవ్వండి

అంతేకాని కూల గొట్టదయ్యా !

పాకల్లో వుండే మాకు ఒక్కొక్క ఇటుక విలువ తెలుసయ్యా !

నాలుగు కమ్మలు గాలికి పోతే కప్పటానికి కష్టపడే మాకు కూల్చటం కష్టపడే మాకు ఈ గడీ కట్టటానికి ఎన్ని ఏండ్లు పట్టింది తెలుసయ్యా !

కూల్చటం కాదయ్యా ! నిలబెట్టటం మీలాంటి పెద్దలు చేయాలి.

ఒ అల్లుని నోటా ఇంతింతా మాటలా ! అని కోప్పడకయ్యా

నన్ను మన్నించయ్యా !

నాలాంటి అల్పులకు ఆ ఏసుప్రభువు జ్ఞాన భిక్షా పెట్టాడయ్యా

దయతో ఆలించి మమ్ముల కరుణించయ్యా "అన్నాడు ఏసుదాసు.

ఏసుదాసు గొంతులో వుంది ఆవేశం కాదు. ఆవేదన

'సృష్టి'ని ఆమోదించి 'లయ'ను వ్యతిరేకించే జ్ఞాని అతనిలో కనిపించాడు 'బి.యస్.'కు

తనకు ప్రవేశం లేని గడీ గురించిన మమకారంలోని ఛాస్తవదృక్పదం 'బి.యస్.'ను ముగ్దున్ని చేసింది

'కామ్రెడ్ ! అంటూ ఏసుదాసు భుజాల మీద చేతులు వేసి ఆప్యాయంగా బి.యస్.పైకి లేవనెత్తాడు

మనస్ఫూర్తిగా అతన్ని హృదయాని కత్తుకున్నాడు.

"అనాదిగా అణచబడిన ఓ సోదరా ! నీలో ఎంత గొప్ప మనసు దాగివుంది. నీవు పేదవు కావు ధనికులకే ధనికుడివి. క్షమాగుణం మనిషిని ఎంత ఉన్నత శిఖరాలలో నిలబెడుతుంది. సోదరా! ఈ గడీ నీకే అప్పగిస్తున్నాను. నిరాదారులైనవారికి నీడనిస్తూ దీన్ని కాపాడు" అన్నాడు బి.యస్. ప్రేమగా

కూల్చటానికి అనుమతి కోరుతున్న దళ సభ్యులతో "వద్దు మన సోదరులకు నీడనిస్తూ కామ్రేడు దాసు ఆదీనంలో వుంటుంది" అని 'బి.యస్.' అనగా ఆశ్చర్యంగా వారు చూశారు.

వారికి మళ్లీ మాట్లాడే అవకాశం ఇవ్వకుండా "పదండి భూములన్ని పంచుదాము" అంటూ ముందుకు అడుగు వేశాడు.

దల సభ్యులు మౌనంగా ఆయనను అనుసరిం

వారు.

* * *

తెలంగాణ పోరాటం ఆపివేశారు

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది.

ప్రజాస్వామ్యం పేర దొరలే మరల ప్రభుత్వం చేపట్టారు.

వీరారెడ్డి దొర ప్రభుత్వంలో అతి ముఖ్యమైన రెవిన్యూ మంత్రిగా వెలిగిపోతున్నారు.

తాను లేని సమయంలో గడీని ఏసుదాసు కాపాడాడని అతనికి తెలిసి ఎంతో సంతోషించాడు

ప్రభుత్వ భూమి నాలుగు ఎకరాలు పట్టా ఇప్పించి, బావి, కరెంటు మోటారు ఇప్పించాడు.

ఉండటానికి ప్రభుత్వ కాలనీలో ఇల్లు ఇప్పించాడు.

గడీలో వుండి ఎప్పటిలా ఇంటిని కాపాడు అన్నాడు.

ఇప్పుడు ఏసుదాసు కర్ర సహాయంతో గడీలో తిరుగుతూ పనివాళ్ళకు నెమ్మదిగా పనులు చెపుతాడు.

దొర కుటుంబం ఎవ్వరు వుండరు. అంతా ప్రభుత్వ భవనంలో ఏ.సి. రూముల్లో వుంటారు.

గడీ ఈనాడు ఆ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణ వంద సంవత్సరాలపై చరిత్ర కలిగి ఈనాడూ కొత్త కట్టడంలా వింత నగిషీలతో వెలిగిపోయే ఆకట్టడం చూడటానికి దూర ప్రాంతాల నుండి వస్తారు జనం.

ఏసుదాసు స్వయంగా తాళం తీసి వారికి గడీ అంతా చూపిస్తాడు. తిరిగి తానే తాళం వేసుకుని తాళవు చెవి బధ్రంగా బొడ్డుకున్న మెలత్రాడుకు బిగిస్తాడు.

భార్య మరియమ్మ కొడుకు ఏసుపాదం, కోడలు రత్నం ఇంట్లో వుండమని వేడ్తీనోరు మొత్తుకున్నా ఆయన జీవితంలో ఎక్కువ భాగం గడీలోనే గడిచిపోతుంది.

* * *

వీరారెడ్డి దొర స్కాచి విస్కీ సేవిస్తూ మటన్ కాబాబులు ఒకటక్కటి నములుతున్నాడు

వాస్తవానికి రాష్ట్రంలో మద్య నిషేధం వుండి వుండాలని గట్టిగా వాదించిన వారిలో వీరారెడ్డి ముఖ్యుడు.

అందుకే ఆయన దేశీయ మద్యం సేవించడు. ఫారిన్ స్కాచ్ మాత్రమే సరదాకోసం రెండు పెగ్గులు వేస్తాడు.

ఈరోజు మంత్రిగారు మంచి హుషరుగా వున్నారు

మంత్రివర్గ సహచరులు కొందరిని తన వెంట తీసుకుని స్వగ్రామం వెళ్లాడు.

ఎంతో కళాత్మకంగా వున్న గడీ భవన నిర్మాణం వారిని ఆశ్చర్య పరిచింది.

వారికి పసందైన విందు ఏర్పాటు చేసి ఒకరోజు సరదాగా గడిపివచ్చారు.

ఆ ఆనందంలో ప్రత్యేకంగా ముసలి ఏసుదాసుకు చలికాలం వేసుకొమ్మని తన కోటు ఇస్తాడు వీరారెడ్డి ఓ రెండు వందల రూపాయల ఖర్చులకని ఇస్తాడు.

మందు నిషాలో పదేపదే ఏసుదాసు జ్ఞాపకం వస్తున్నాడు.

"ఏసుదాసు! నీవు నాకెంతో సేవా చేశావురా!

చివరకు నాగడీని నీప్రాణాలొడ్డి కాపాడావు

నిన్ను జీతగానిగా తప్ప నామేలు కోరే ఆత్మీయునిగా ఎప్పుడూ చూడలేదు.

అయినా పెద్దమనసుతో అపురూపమైన భవనం తిని నేలమట్టం కాకుండా కాపాడావు.

నీకు భూమి ఇప్పించాను, బావి ఇప్పించాను మోటారు ఇప్పించాను ఇల్లు ఇప్పించాను,

ఇవన్నీ పేదవానికి ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలు.

ఇందులో నా గొప్ప తన మేముంది ?

అందరిలా నీవూ అవి పొందావు

కాని నేను

ఎవరు పొందలేని అపురూప కానుక నీవల్ల పొందాను.

అది ఈనాడు మన ప్రాంతానికే గర్వకారణంగా నిలబడింది.

నిన్ను అనాడు ఎంత అవమాన పరిచాను. నీవు కాపాడిన గడీలోకి నిన్ను ఎప్పుడూ ప్రవేశించ నివ్వలేదు

అంటరాని వాడివని అంక్షవిధించాను

అంటరాని వాడివి నువ్వు కాదని మలినమైన మనసున్న నేనని రుజువు చేశావు.

వజ్రం వంటి స్వచ్ఛమైన మనసున్న నీముందు నేను అంటరాని వాడిని.

కులం కాదు వ్యక్తి విలువను తెలిపేది గుణం అని నిరూపించావు.

నీకేమి దానం చేసి నా మనసును తృప్తి పరచాలని ఎంత ప్రయత్నించినా అది ఎదురు తిరుగుతూనేవుంది.

పదే పదే ఆ మనసు శాసిస్తూనేవుంది

"పిచ్చోడ ! ఎందుకు నిన్ను నీవు వంచించుకుంటావు ?

నీవు అతని ద్వారా అపురూపమైన భవనం కాపాడబడిందనే కృతజ్ఞతతో చేసిన దానాలవి.

మరి ఏసుదాసు ?

ఏ ఫలాపేక్ష లేకుండా నీకు అపురూపమైన భవనం దానం చేశాడు.

ఎవరి దానం గొప్పది ?

ఓటమి అంగీకరిస్తూ వీరారెడ్డి దొర మౌనంగా మరో పెగ్గు స్కాచ్ గొంతులోకి దింపుకున్నాడు

* * *

ఏసుదాసు హడావిడిగా కర్రతాటిస్తూ ఇంట్లోకి ప్రవేశించాడు

"ఒరేయ్ ఏసుపాదం పట్నం నుండి దొర కబురెట్టాడురా

నీ భార్య రత్నాన్ని పెద్ద హాస్పిటల్లో చేర్పించి క్షయ రోగం బాగుచేయిస్తాడుట.

సామానుకోసం జీబువచ్చిందిరా. అందులోనే రమ్మని కబురెట్టాడు మీ అమ్మను కూడా తీసుకెళ్ళు నాలుగురోజులాడే వుండి బాగుచేయించుకుని రాండి.

నేనిక్కడ వుండి గడీ, మన వ్యవసాయం చూసుకుంటాలే ఏ దిగులు లేకుండా వెళ్లిరా ! అన్నాడు కొడుకుతో

దొరే అన్ని ఖర్చులు భరించి బాగు చేయిస్తాన్నాడనే సంతోషంతో తొందరగానే తయారై ఇంటి ముందాగిన జీబులో పట్నం వెళ్ళి పోయారు ముగ్గురు.

ఆ రాత్రి గడీలోనే వసారాలో తృప్తిగా రెప్పవాల్చిన ఏసుదాసు రెప్పలు మరల విడివడ లేదు.

నిద్రలోనే జీవి శరీరం వీడింది.

పెదవులపై చిరునవ్వు మాత్రం అలాగే వుండిపోయింది.

తాను ప్రాణం కన్నా మిన్నగా ప్రేమించిన ఆగడీలోనే తన తుది శ్వాస విడిచానన్న తృప్తి కాబోలు.

*


## తెల్లమచ్చలు

అత్యంత శీఘ్రంగా, ప్రభావశీలియైన మందుతో తెల్లమచ్చ రంగు మారి, నెమ్మదిగా శరీరం రంగులో మచ్చ లేర్పడు కారణం దూరం చేస్తూ కల్సిపోవును. పరీక్షించుటకు 7 రోజుల మందు ఉచితంగా పంపుతాము. మిగిలిన వైద్యాలతో విసుగు, నిరాశ చెందితే మాకు రోగి వయస్సు, మచ్చల వివరములతో వ్రాయండి.

## గుప్తరోగము

స్వర్ణభస్మము, కేసరి, కస్తూరి, ముత్యము, రజిత భస్మములు, మూలికలతో తయారుచేసిన ఔషధములతో స్వప్నదోషములు, శుక్రహీనత, ధాతుచింత, నరముల బలహీనత, అంగదోషము వంటివి పోవును. ఆనందకరమైన వైవాహిక జీవితాన్ని పొందవచ్చును. పరీక్షార్థం 7 రోజుల ఉచిత మందు పంపగలము. రోగి వయసు వివరములతో వ్రాయండి. పూర్ణచికిత్స కలదు.

## జుట్టుతెల్లబడుట, రాలుట

చిరుప్రాయంలో జుట్టు తెల్లబడుట రాలుటకు విలువైన వనమూలికలతో తయారుచేయబడిన మా హెయిర్‌టోన్® మందు కలదు. నల్లని ఒత్తైన జుట్టు, దట్టముగా పెరిగి జ్ఞాపకశక్తి పెరిగి, మెదడును చల్లపర్చును. రోగి వయస్సు వివరములతో తెల్పండి. ఒక్క కోర్సు 100, స్పెషల్ కోర్సు 150/-

**SHRI AYURVEDIC PHARMACY**

P.O: KATRI-SARAI (GAYA)